రాజన్నను దర్శించుకున్న శృంగేరి పీఠం సంచాలకుడు

ప్రసాదాన్ని అందజేస్తున్న రాజేశ్వరశర్మ

వేములవాడ టౌన్,సెప్టెంబర్ 29 : వేములవాడ రాజరాజేశ్వరస్వామివారిని ఆదివారం శృంగేరి పీఠం సంచాలకుడు పసర్లపాటి బంగారయ్యశర్మ దర్శించుకున్నారు. అనంతరం స్వామివారి మండపంలో వారికి అర్చకులు ఆశీర్వచనం చేసి, స్వామి వారి శేషవస్త్రం కప్పి, ప్రసాదాన్ని అందజేశారు. వారి వెంట రాజన్న ఆలయ ప్రధానార్చకుడు నమిలకొండ రాజేశ్వరశర్మ, ఆలయ ఏఈవో గజ్వెల్ రమేశ్ బాబు, ఆలయ పర్యవేక్షకుడు తిరుపతిరావు, జగద్గురు సేనట్రస్ట్ చైర్మన్ సీతారామాచార్యులు, కార్యదర్శి మాదం బాబు, సలహాదారులు జైన్, బుచ్చయ్య, రాజాగౌడ్, నాగరాజు, ఉపన్యాసకుడు మాసం రత్నాకర్ ఉన్నారు. దర్శనం అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ దక్షిణ కాశీగాప్రసిద్ధి చెందిన వేములవాడలో జగద్గురు సేన ట్రస్ట్ వేములవాడ వారి ఆధ్వర్యంలో 108 అడుగుల ఆది శంకరాచార్య విగ్రహాన్ని ప్రతిష్టించి, వరల్డ్ ఇన్ఫంట్ చైల్డ్ ఎడ్యుకేషన్ కోసం తెలంగాణ భారతీయ యూనివర్సిటీని త్వరలో ప్రారంభించనున్నట్లు, ఈ ప్రతిష్ఠ వివిధ రాష్ట్రాలు, దేశాలలో ప్రాచుర్యాన్ని కలిగించేలా చేస్తామని బంగారయ్యశర్మ తెలిపారు.

పంచాయతీ కార్మికులకు హెల్త్ కార్డులు ఇవ్వాలి

చందుర్తి సెప్టెంబర్ 29 : పంచాయతీలో పనిచేస్తున్న కార్మికులందరికీ హెల్త్ కార్డులు ఇవ్వాలని జిల్లా పంచాయతీ కార్మికుల సంఘం అధ్యక్షుడు మల్యాల నర్సయ్య కోరారు. ఆదివారం బండపల్లి గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న పంచాయతీ కార్మికుడు రామస్వామిని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పని చేస్తున్న నిరుపేద కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. కాంగ్రెస్ ఎన్నికల హామీలో ఇచ్చిన పంచాయతీ కార్మికులకు బీమా సౌకర్యాన్ని వర్తింపజేయాలన్నారు. మృతి చెందిన కార్మికులకు ఎక్స్గ్రేషియా అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు నర్సయ్య, రాములు, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు చేయూత

ముస్తాబాద్, సెప్టెంబర్ 29 : పేదలకు తనవంతు సహకారం అందిస్తూ మండలంలో దయాహృదయుడిగా నిలుస్తున్న గూడెం గ్రామంకు చెందిన చిట్నేని మాధవి–వెంకటేశ్వరరావు దంపతులు తల్లిదండ్రులు లేని రెండు పేద కుటుంబాల పిల్లలకు ఒకరికి రూ.10 వేలు ఇంక్కొకరికి రూ. 5 వేలు బ్యాంకులో ఫిక్స్డ్ డిపాజిట్ చేసి ఔదార్యాన్ని ప్రకటించారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులకు నోట్ బుక్స్ దుస్తులు, నిరుపేదలు మరణిస్తే తనవంతు సహకారంగా నగదు వితరణ చేయడం లాంటి కార్యక్రమాలు చేస్తున్న వెంకటేశ్వరావు దంపతులను స్థానిక నాయకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస మండలాధ్యక్షుడు సురేందర్ రావు, మాజీ ఏఎంసీ చైర్మన్ చిట్నేని అంజన్ రావు , శ్రీనివాస్ రావు, కట్ట బాపురావు, మాజీ సర్పంచ్ పోతి రెడ్డి రాజయ్య, సుధాకర్ రెడ్డి, ఆంజనేయులు, నరేశ్, నాయకులు పాల్గొన్నారు.

అక్రమ కనెక్షన్లు ఉంటే చర్యలు

ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 29 : అక్రమంగా కనెక్షన్లను ఏర్పాటు చేసుకొని, అక్రమ కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవని సెస్ ఏఈ పృథ్వీ హెచ్చరించారు. ఇటీవల రాజన్నపేట శివారులోని ఓ ట్రాన్స్ఫార్మర్ చెడిపోవడంతో కొత్త ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేసి, ఆయన మాట్లాడారు. నెల రోజుల క్రితం ట్రాన్స్ఫార్మర్ను ఏర్పాటు చేశామని, తిరిగి అది నాలుగైదు రోజులకే చెడిపోవడానికి కొందరు అక్రమంగా విద్యుత్ కనెక్షన్లను ఏర్పాటు చేసుకున్నట్లు అనుమానంగా ఉందని దీంతో ట్రాన్స్ఫార్మర్పై లోడెక్కెవై ట్రాన్స్ఫార్మర్ చెడిపోతున్నట్లు తెలిపారు. భవిష్యత్లో విద్యుత్ సరఫరా విషయంలో అక్రమాలకు పాల్పడిన వ్యక్తులపై చర్యలుంటాయని హెచ్చరించారు.

కార్యకర్తలు సైనికుడిలా పని చేయాలి

బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జి ఇన్చార్జి లక్ష్మీనర్సింహారావు

కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతున్న వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనర్సింహరావు

చందుర్తి,సెప్టెంబర్ 29 : కార్యకర్తలు సైనికుడిలా పనిచేయాలి బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనర్సింహారావు పిలుపునిచ్చారు. చందుర్తి, రుద్రంగి మండలాల కార్యకర్తలతో లింగంపేటలో శనివారం నిర్వహించిన బీఆర్ఎస్ వనభోజన కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఆచరణ సాధ్యం కాని హామీలతో కాంగ్రెస్ ప్రజలను మోసం చేసిందన్నారు. కాంగ్రెస్కు రాబోయే రోజుల్లో ప్రజలు గుణపాఠం చెబుతారన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ బలాన్ని, బలగాన్ని చూపించాలని దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు మ్యాకల ఎల్లయ్య, దేగవత్ తిరుపతి, ఫ్యాక్స్ చైర్మన్లు జలగం కిషన్ రావు, తిప్పని శ్రీనివాస్, మాజీ ఎంపీపీ చిలుక పెంటయ్య, మాజీ ఏఎంసీ చైర్మన్లు ఏనుగుల శ్రీనివాస్, దప్పుల అశోక్, సెస్ డైరెక్టర్ ఆకుల గంగారం, నాయకులు గంగం మహేశ్, మాడిశెట్టి ఆనందం, గ్రామ అధ్యక్షులు, యువజన విభాగం నాయకులు, సోషల్ మీడియా కన్వీనర్లు, ముఖ్య కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

భక్త జన సంద్రం.. రాజన్న ఆలయం

మొక్కులు చెల్లించుకున్న భక్తులు

ఆలయంలో భక్తులు

వేములవాడ టౌన్, సెప్టెంబర్ 29 : వేములవాడ రాజన్న ఆలయం ఆదివారం భక్తులతో కిటకిటలాడింది. ఉదయమే భక్తులు పవిత్ర ధర్మగుండంలో స్నానాలు చేసి, స్వామివారిని దర్శించుకొని, కోడెమొక్కులు చెల్లించుకున్నారు. సుమారు ఎనిమిది వేలకు పైగా భక్తులు దర్శించున్నారని, వివిధ ఆర్జిత సేవల ద్వారా సుమారు రూ. 7 లక్షల ఆదాయం సమకూరినట్లు ఆలయ అధికారులు వెల్లడించారు.

రాజన్న గోశాలలో కలెక్టర్ ప్రత్యేక పూజలు

వేములవాడ రాజరాజేశ్వరస్వామివారి ఆలయ గోశాలలో ఆదివారం కలెక్టర్ సందీప్కుమార్ ఝా కుటుంబసమేతంగా కలిసి గోపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పండితులు సువర్ణ రాధాకృష్ణ ఆధ్వర్యంలో కలెక్టర్ గోపూజ నిర్వహించుకున్నారు. వారి వెంట ఆలయ ఈవో వినోద్రెడ్డి, ఏఈవో శ్రీనివాస్, పర్యవేక్షకులు నర్సయ్య ఉన్నారు.

గోశాలలో గోపూజ చేస్తున్న కలెక్టర్

శరన్నవరాత్రులకు రాజన్న ఆలయ ముస్తాబు

వేములవాడ రాజన్న ఆలయంలో అక్టోబర్ 3 నుంచి 12 వరకు శరన్నవరాత్రోత్సవాలు వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో వినోద్రెడ్డి వెల్లడించారు. నవరాత్రోత్సవాలకు ఆలయంలోని గజ, అశ్వ, నెమలి వాహనాలను శుభ్రం చేశారు. నాగిరెడ్డిమండపంలో అమ్మవారు కొలువుదీరేందుకు మండపాన్ని సిద్ధం చేశారు.

నిర్మించారు.. వదిలేశారు

- పాత పంచాయతీ కార్యాలయంలో కార్యకలాపాలు
- పట్టించుకోని అధికారులు

చిన్నలింగాపూర్లోని నూతన పంచాయతీ కార్యాలయం

సిరిసిల్ల రూరల్, సెప్టెంబర్ 29 : మండలంలోని నర్సింహులపల్లెలోని నూతన గ్రామ పంచాయతీ కార్యాలయం ప్రారంభానికి నోచుకోలేదు. 2023 సంవత్సరంలోనే రూ.16 లక్షల నిధులతో నూతన పంచాయతీ కార్యాలయం నిర్మాణం పూర్తి చేశారు. సుమారు ఏడాది దాటినా, ఇంకా పాత పంచాయతీ కార్యాలయంలోనే కార్యకలాపాలు నిర్వహిస్తుండడం గమనార్హం. పాత గ్రామ పంచాయతీ కార్యాలయం భవనం శిథిలావస్థలో ఉన్న అధికారులు పట్టించుకోవడం లేదని తెలుస్తోంది. చక్కని నూతన పంచాయతీ కార్యాలయ భవనం ఉన్నా, ఇంకా పాత పంచాయతీ భవనంలో కొనసాగించడంపై అసహనం వ్యక్తం మవుతోంది. ఇప్పటికైనా నూతన పంచాయ తీ కార్యాలయం ప్రారంభించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

డాక్టర్ చందర్ ఐఎంఏ అధ్యక్షుడిగా ఎన్నికపై హర్షం

ముస్తాబాద్, సెప్టెంబర్ 29 : మండలంలోని సేవాలాల్తండాకు చెందిన డాక్టర్ బీ చందర్ సిదిపేట జిల్లా ఐఎంఏ (ఇండియన్ మెడికల్ అసోసియేషన్) అధ్యక్షుడిగా ఎన్నికపై మండల ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని మెడికల్ కాలేజీలో వైద్య విద్యార్థులకు విద్యబోధన చేస్తున్న చందర్ గిరిజనతండాలోని పేద కుటుంబంలో జన్మించి హాస్టల్లో ఉంటూ చదివి డాక్టర్గా ఎదిగారని ఆయన ఉన్నతంగా ఎదిగాన గ్రామంలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి, వైద్య సేవలు అందించే వారని, గిరిజన విద్యార్థులు చదివే పాఠశాలలో సొంత ఖర్చుతో కేరళ నుంచి ప్రైవేట్ ఉపాధ్యాయులను పెట్టి గ్రామంలోని విద్యార్థులకు ఇంగ్లిష్ బోధన చేసేందుకు కృషి చేశారన్నారు. గ్రామాభివృద్ధికి సహకరిస్తూ పేదలకు ఉచితంగా వైద్యం చేస్తూ సేవలందించి చందర్ జిల్లా ఐఎంఏ అధ్యక్షుడిగా ఎన్నిక కావడంపై సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ జన్మనిచ్చిన ఊరు, చదివిన బడి, మండల ప్రజలను మచిపోలేనని తనవంతు సహకారం అందిస్తాన్నారు.

బాధిత కుటుంబానికి సాయం

ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 29 : గొల్లపల్లికి చెందిన బీఆర్ఎస్ సోషల్మీడియా కార్యకర్త ఎం నాగరాజు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందగా, అతడి వద్ద విద్యాబుద్ధులు నేర్చుకున్న గొల్లపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల 2004–2005 (పదోతరగతి) పూర్వ విద్యార్థులు సదరు కుటుంబానికి సాయం అందజేశారు. ఆదివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి, రూ. 25 వేలు సాయం అందజేశారు.

పే బ్యాక్ టు సొసైటీ వార్షికోత్సవం

గంభీరావుపేట, సెప్టెంబర్ 29 : మండల పే బ్యాక్ టు సొసైటీ 5వ వార్షికోత్సవ వేడుకలను సభ్యులు ఆదివారం నర్మాల ఎగువ మానేరు అతిథి గృహంలో ఘనంగా నిర్వహించారు. సొసైటీ ద్వారా ఐదేళ్లలో సమాజానికి అందించిన ఆయా సేవలు, పరిష్కరించిన సమస్యలను గుర్తు చేసుకుంటూ సొసైటీ 5వ వార్షిక విజయోత్సవ కార్యక్రమాన్ని వారు ఘనంగా జరుపుకున్నారు. ఇటీవల పదోన్నతి పొంది బదిలీ అయిన సొసైటీ ఉద్యోగులను వారు సన్మానించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ భిక్షపతి, ఎక్సైజ్ టాస్క్ఫోర్స్ ఇన్స్పెక్టర్ ఎంపీఆర్. చంద్రశేఖర్, మండల విద్యాధికారులు సంటి గంగారాం, కరికె యోసెఫ్, పాఠశాల హెచ్ఎంలు అంబటి రవీందర్, దోసల శ్రీనివాస్, పోతుల నారాయణ, రాజయ్య, బాలరాజు, ఉపాధ్యాయులు రాజమల్లికార్జున్, అజయ్కుమార్, ప్రభాకర్, రమేశ్, బాను, రాములు, సత్య, భూదేవి, ధర్మపురి, నర్సవ్వ సభ్యులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★ప్రముఖ ప్రసిద్ధిగాంచిన కంపెనీలో, TEAM-LEADERSగా జగిత్యాల మరియు చుట్టు ప్రక్క ప్రాంతాలలో పనిచేయుటకు M/F కావలెను. Q: 10th ఆపైన. సెల్: 93930 55164.
NTK-335257

ONE SITTING FOR DISCONTINUED STUDENTS
Direct 10th, Inter:- MPC/M.BIPC/ BIPC/ MEC /CEC/ HEC Degree:- BA/BCOM/ BSC / BBA/ BBM/ BCA /B.ED /B.Tech. PG:- M.A / M.COM/ MSC/ MBA / MCA & M.Tech All the courses are recognized under all private & Govt Universities.
Contact No: 9490577501

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్ట్రా లైన్కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

ముస్తాబాద్, సెప్టెంబర్ 29 : సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని జిల్లా అధ్యక్షుడు తుమ్మ రాజేందర్ ప్రభుత్వాన్ని కోరారు. 15 ఏండ్ల నుంచి విద్యావ్యవస్థలో ఎన్నో రకాల పనులు మండల విద్యాధికారి కార్యాలయంలో మధ్యాహ్న భోజన పథకం అమలు తీరు, పుస్తకాల పంపిణీ, యూనిఫాంల పంపిణీ వివిధ రకాల పనులు నామమాత్రపు వేతనంతో పనిచేస్తున్నామన్నారు. ఎన్నికలకు ముందు సీఎం రేవంత్ రెడ్డి వరంగల్ జిల్లాలో దీక్ష చేస్తున్న సందర్భంలో అక్కడికి వచ్చి త్వరలో కాంగ్రెస్ ప్రభుత్వం రాబోతుంది మీది వంద రోజుల్లో మీ యొక్క డిమాండ్లు నేరవేరుస్తామని హామీ ఇచ్చారన్నారు. ఆ సందర్భంలో చాయ్ తాగే లోపు మీ సమస్యలు పరిష్కరించవచ్చన్నారన్నారు. ప్రస్తుతం కాంగ్రెస ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 10 మాసాలైనా ఎలాంటి స్పందన లేదన్నారు. ఇప్పటివరకు అనేక మంది కాంట్రాక్టు ఉద్యోగులు వివిధ కారణాలతో రోడ్డు ప్రమాదాల్లో మరణించారని, వాళ్లకి ఇప్పటివరకు ఒక్కరూపాయి ఎక్స్గ్రేషియా కూడా అందలేదని ఇప్పటికైనా ప్రభుత్వం సుప్రీంకోర్టు తీర్పు మేరకు సమాన పనికి సమాన వేతనం, ప్రభుత్వ శాఖలో మూడేళ్లు పనిచేస్తే క్రమబద్ధీకరణ చేయాలని జీవో ఉన్నదని దీనికి అనుగుణంగా మా యొక్క డిమాండ్లను నెరవేర్చి రెగ్యులర్ చేయాలని కోరారు. చనిపోయిన కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. లేకుంటే జిల్లా కేంద్రాల్లో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ కయ్యం ఉపాధ్యక్షుడు దేవయ్య, శ్రీనివాస్, నవీన్ ఉపేందర్, నరేశ్, మహిళా అధ్యక్షురాలు జయ నీరజ వెంకటస్వామి పరశురాములు, దేవరాజు రాజు పాల్గొన్నారు.

సెస్ అధికారులపై చర్యలు తీసుకోవాలి

నిరసన వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు

వీర్నపల్లి, సెప్టెంబర్ 29 : విద్యుత్ సమస్యను పరిష్కరించాలని కోరితే దురుసుగా ప్రవర్తించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని గర్జనపల్లి గ్రామస్తులు అదివారం డిమాండ్ చేశారు. సెస్ అధికారుల తీరును నిరసిస్తూ గ్రామంలో నిరసన వ్యక్తం చేశారు. వారు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఎస్సీ కాలనీలో విద్యుత్ బకాయిలు ఉన్నాయని, సెస్ సిబ్బంది కనెక్షన్ కట్ చేశారు. బకాయిలు చెల్లిస్తేనే విద్యుత్ పునరుద్ధిస్తామని గ్రామస్తులకు తెలిపారు. దీంతో మీటర్ లో ఉన్న రీడింగ్ కంటే ఎక్కువ రీడింగ్ కొట్టారని, సవరించాలని సిబ్బందిని వేడుకున్నారు. వినియోగదారుడు వాడిన బిల్లు వాస్తవమైతే, బకాయి ఉంటే వాయిదా పద్ధతిలో చెల్లిస్తామని వారు కోరారు. ఉన్నతాధికారుల ఆదేశాలతోనే కనెక్షన్ తొలగించమని సిబ్బంది తెలిపారు. ఇదే విషయంపై సెస్ ఏడీ ఈతో ఫోన్లో మాట్లాడితే పుక్కానికి కరెంట్ ఎన్ని రోజులు వాడుతారు, బిల్లు చెల్లిస్తే కనెక్షన్ ఇస్తామని దురుసుగా మాట్లాడినట్టు బీఎస్పీ మండల అధ్యక్షుడు గజ్జెల ప్రశాంత్ అన్నారు. సదరు అధికారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

బైక్ చోరీ

చందుర్తి ,సెప్టెంబర్29 : మండలం మూడపల్లి గ్రామంలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం బైక్ను గుర్తు తెలియని వ్యక్తి అపహరించాడు. ఏఎస్ఐ బాపు కథనం ప్రకారం.. మండలంలోని మరిగడ్డ గ్రామం చెందిన నేతికుంట శ్రీనివాస్ ద్విచక్ర వాహనంపై మూడపల్లి గ్రామంలోని వేంకటేశ్వర స్వామి ఆలయానికి వెళ్లాడు. ఆలయంలో పూజలు చేసుకుని తిరిగి వచ్చేసరికి బైక్ కనిపించకుండా పోయిందని బాధితుడు శ్రీనివాస్ ఇచ్చిన ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ బాపు తెలిపారు.

కోనరావుపేటలో గ్రామస్తుల ఆందోళన

కోనరావుపేటలో అందోళన చేస్తున్న గ్రామస్తులు

కోనరావుపేట, సెప్టెంబర్ 29 : మండల కేంద్రంలో స్వశక్తి మహిళా సంఘం సభ్యులు భూమిని అమ్మే ప్రయత్నం చేస్తున్నారని, గ్రామస్తులు ఆదివారం ఆందోళనకు దిగారు. కొన్నేండ్లుగా సర్వే నంబర్ 328 లో మూడెకరాల పది గుంటల భూమి గ్రామంలోని మహిళా సంఘాల పరిధిలో ఉన్నది. ఈ క్రమంలో విక్రయించేందుకు మహిళా సంఘం సభ్యులు ప్రయత్నిస్తున్నారని, గ్రామస్తుల దృష్టికి రాగానే భూమి వద్దకు వెళ్లి అందోళన చేపట్టారు. భూమిని విక్రయించడం సరికాదని రైతులంతా పోగు చేసిన సొమ్ముతోనే భూమి కొనుగోలు చేశారని పేర్కొన్నారు. విక్రయించే ఆలోచన మానుకోవాలని తెలిపారు.

గ్రామ దేవతలకు ఆది శ్రీనివాస్ ప్రత్యేక పూజలు

రుద్రంగి, సెప్టెంబర్ 18 : మండల కేంద్రంలోని గ్రామ దేవతలను కలిసి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కుటుంబ సభ్యులతో ఆదివారం దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ముత్యాల పోచమ్మ, ఈరన్నపాట పోచమ్మ. ఇందూరి పోచమ్మను దర్శించుకున్నారు. గ్రామ దేవతల ఆశీస్సులతో ప్రజలు సంతోషంగా ఉండాలని కోరుకున్నారన్నారు. మాజీ జడ్పీటీసీ మీనయ్య, నాయకులు మనోహర్, తిరుపతి, మోహన్, గంగనర్సయ్య, శ్రీనివాస్, అభిలాష్, మహేశ్ పాల్గొన్నారు.

ప్రభుత్వ విప్‌ను కలిసిన వెంకట్రావుపేట గ్రామస్తులు

కోనరావుపేట: మండలంలోని వెంకట్రావుపేట గ్రామానికి చెందిన పలువురు గ్రామస్తులు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌ను కలిసి తమ గోడును వెల్లబోసుకున్నారు. వివరాల్లోకి వెళ్తే గ్రామానికి చెందిన పాత స్వాతి అనే వ్యాపారి కిరాణం నడుపుతూ గ్రామంలో 30 మంది వద్ద సుమారు రూ. 80 లక్షలు అప్పుగా తీసుకుంది. ఈ క్రమంలో ఎవ్వరికీ తెలియకుండా ఇల్లును అమ్మి సొమ్మును తీసుకొని పరారైంది. దీంతో విషయం తెలుసుకున్న గ్రామస్తులు స్థానిక పోలీస్స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఇప్పటికీ స్వాతి ఆచూకీ తెలియక పోవడంతో బాధితులు తమ సమస్యను ఎమ్మెల్యేను కలిసి విన్నవించారు. ఎలాగైనా తమ డబ్బులు ఇప్పించి న్యాయం చేయాలని కోరారు. పార్టీ మండలాధ్యక్షుడు పాషా, నేతలు రవీందర్ ఉన్నారు.

ఎస్ఐ రామ్మోహన్‌ను కలిసిన బీఆర్ఎస్‌వై నేతలు

సిరిసిల్ల రూరల్, సెప్టెంబర్ 29 : తంగళ్లపల్లి ఎస్ఐ రామ్మోహన్‌ను తంగళ్లపలి మండల బీఆర్ఎస్‌వై నేతలు కలిశారు. ఇటీవల బదిలీపై తంగళ్లపల్లికి ఎస్ఐ రామ్మోహన్ బాధ్యతలు స్వీకరించిన విషయం తెలిసిందే.. దీంతో మర్యాద పూర్వకంగా బీఆర్ఎస్‌వై మండలాధ్యక్షుడు అవదూత మహేందర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌వై నేతలు కలిసి, శాలువాతో సన్మానించి, అభినందనలు తెలిపారు.

చందాలతో అంత్యక్రియలు..

అంత్యక్రియల్లో పాల్గొన్న గోపాలాచారి

ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 29 : గంభీరావుపేట మండలం కొత్తపల్లికి చెందిన వేదాంతి గోపాలాచారికి తన తల్లి పద్మావతి(99) అంటే ఎంతో ఇష్టం. ఆయన పలు ఆలయాల్లో పని చేసేటప్పుడు తల్లి వద్దే ఉండేవాడు. అయితే తల్లి వయసు మీద పడడంతో ఆమె ఆలనాపాలనా చూసేందుకు కుటుంబ సభ్యులు ఇష్టపడ లేదు. దీంతో ఆయన తల్లితో కలిసి మండల కేంద్రంలోని వృద్ధాశ్రమంలో చేరా డు. మద్యానికి బానిసైన గోపాలాచారి ఏడు నెలల క్రితం తల్లి విడిచి వెళ్లిపోయాడు. ఈ క్రమంలో శనివారం పద్మావతి మృతి చెందింది. కుటుంబ సభ్యులకు చెప్పగా, మృతదేహాన్ని తీసుకెళ్లేందుకు సుముఖం వ్యక్తం చేయకపోవడంతో గోపాలాచారికి సమాచారం ఇచ్చారు. ఎన్ఆర్ఐ రాధారపు సత్యం, దాతలు సాయం అందించగా, గిద్ద చెరువు వద్ద గోపాలాచారి తలకొరివిపెట్టగా గ్రామ స్తులు, సిబ్బంది అంత్యక్రియలు పూర్తి చేశారు.

హోటల్ గంగమ్మ మృతి

- 50 ఏళ్లకుపైగా మిర్చి గంగమ్మగా సుపరిచితురాలు
- అనారోగ్యంతో మృతి

గంగమ్మ (ఫైల్ ఫోటో)

వేములవాడ , సెప్టెంబర్ 29 : పట్టణానికి చెందిన హోటల్ గంగమ్మ (92) శనివారం అర్ధరాత్రి మృతి చెందారు. వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఎదుట 1970లో చాయి, మిర్చి హోటల్ ప్రారంభించింది. 1980లో ఉన్నత పాఠశాలలోని కొంత భాగాన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలగా మారింది. ఈ నేపథ్యంలో గంగమ్మ కూడా కళాశాల పక్కన సొంత స్థలాన్ని కొనుగోలు చేసి తన హోటల్‌ను 1984లో అక్కడికి మార్చారు. అప్పటి రోజుల్లో గంగమ్మ హోటల్ మాత్రమే ఉండడంతో పాఠశాల, కళాశాలలోని ఉపాధ్యాయులు, అధ్యాపకులతో పాటు విద్యార్థులకు 54 ఏండ్ల నుంచి గంగమ్మ సుపరిచితురాలు. ప్రస్తుతానికి గంగమ్మ హోటల్ కొనసాగుతున్నప్పటికీ కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె శనివారం అర్ధరాత్రి మృతిచెందారని బంధువులు తెలిపారు. ఆమె మృతిపై బీఆర్ఎస్ నాయకులు ఏనుగు మనోహర్రెడ్డి, పిట్టల వెంకటేశం, కర్ల శేఖర్, ప్రేమ్చారి, పండుగ రాజు, పోచెట్టి, లాల నర్సింగం, శ్రీకాంత్, కనకరాజు, రవి, రమేశ్, శ్రీనివాస్ , మహేశ్ , దేవయ్య నివాళులర్పించారు.

ముత్తయ్యను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

మాజీ ఎమ్మెల్యే పరామర్శ

ఇల్లంతకుంట, సెప్టెంబర్ 29 : మండలంలోని వెల్జీపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు గుండ ముత్తయ్య తల్లి ఎంకవ్వ రెండు రోజుల క్రితం మృతి చెందగా, వారి కుటుంబ సభ్యులను మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు ఆదివారం పరామర్శించారు. వారి వెంట సెస్ డైరెక్టర్ మల్లుగారి రవీందర్ రెడ్డి, నాయకులు వెంకన్న, చిలువేరు సంతోష్ రెడ్డి, రాం భూపాల్ ఉన్నారు.

బీఆర్ఎస్ నాయకుల..

కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న నాయకులు

బోయినపల్లి, సెప్టెంబర్ 29 : మండల కేంద్రానికి చెందిన దాసరి బాబు (45) గల్ఫ్లో మూడు రోజుల క్రితం గుండెపోటుతో మృతి చెందాడు. కాగా, ఆదివారం బాబు మృతదేహం స్వగ్రామం చేరుకోగా, బాధిత కుటుంబ సభ్యులను బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్రెడ్డి, మాజీ పబ్లిక్ ప్సాసిక్యూటర్ ధర్మేందర్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గుడిసె సదానందం, పవన్, తిరుపతి పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన చల్మెడ

పరామర్శిస్తున్న బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ

చందుర్తి, సెప్టెంబర్ 29: మండలంలోని లింగంపేటకు చెందిన ఆర్ఎంపీ వైద్యుడు శ్రీరామోజు గంగారాజం తాత ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, ఆదివారం వారి కుటుంబ సభ్యులను బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీ నర్సింహారావు పరామర్శించారు. వారి వెంట మండలాధ్యక్షుడు ఎల్లయ్య, సీనియర్ నాయకులు కిషన్ రావు, చిలక పెంటయ్య, డప్పుల అశోక్, రమేశ్ రావు, ఆకుల ఎల్లయ్య, రవి తదితరులు ఉన్నారు.

నూతన నియామకం

ముస్తాబాద్, సెప్టెంబర్ 29 : మండలంలోని బంధనకల్ గ్రామ కేటీఆర్ సేన గ్రామ కమిటీని ఆదివారం నియమించినట్లు మండల కేటీఆర్ సేన అధ్యక్షుడు వంగరి దిలీప్ పత్రికలను పంపిన ప్రకటనలో తెలిపారు. కేటీఆర్ సేన గ్రామ శాఖ అధ్యక్షుడిగా చిగురు నవీన్ ఉపాధ్యక్షుడిగా చింతాకుల ప్రవీన్ కార్యదర్శి